Registered No. HSE-49/2016

# ఆంధ్రప్రదేశ్ రాజపత్రము
# THE ANDHRA PRADESH GAZETTE
## PUBLISHED BY AUTHORITY

**W.No.10** AMARAVATI, WEDNESDAY, MARCH 15, 2023 **G.2804**

**PART II - MISCELLANEOUS NOTIFICATIONS OF INTEREST TO THE PUBLIC**

--x--

# NOTIFICATIONS BY HEADS OF DEPARTMENTS Etc.,

## సహకార సంఘముల డిప్యూటీ రిజిస్ట్రారు
## కాకినాడ.

**దొంతి సంఖ్య 2063 / 2013 - ఇ.** **తేది: 04-01-2023.**

ఉషాకిరణ్ లేబర్ కాంట్రాక్టు సహకార సంఘం లిమిటెడ్ నెం.సి-980 ఏటిమొగ, తూర్పుపేట, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ జిల్లా సంఘ కార్యకలాపములు - పరిసమాప్తి.

నిర్దేశము: 1 సహకార సంఘములు డిప్యూటీ రిజిస్ట్రారు, కాకినాడ వారిచే జారీచేయబడిన నోటీసు దొంతి సంఖ్య.1491/2022-ఇ, తేది. 12.12.2022.

&&&&

**ఉత్తర్వులు:**

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ మండలము లోని ఉషకిరణ్ లేబర్ కాంట్రాక్టు సహకార సంఘం లిమిటెడ్ నెం.సి-980 ఏటిమొగ, తూర్పుపేట ది.5.2.2014వ తేదిన రిజిష్టరు కాబడినది.

సంఘము చాలా సంవత్సరముల నుండి ఏవిధమైన కార్యకలాపములు నిర్వహించకుండా నామమాత్రముగా నిలిచియున్నదని, సంఘ అభివృద్ధికి సంఘ మాజీ పాలకవర్గముకాని, సభ్యులుకాని చర్య తీసుకోనుటలేదని, సంఘమునకు చాలా కాలము నుండి పాలకవర్గమునకు ఎన్నికలు జరుగుటలేదని, సంఘము వలన సంఘ సభ్యులకు ఏవిధమైన ఉపయోగములేదని, జిల్లా సహకార ఆడిట్ అధికారి, కాకినాడ వారిచే సంఘము పుస్తకములు లభ్యముకాని జాబితా నందు ఉంచడమైనదని, తదితర కారణములచేత సహకార సంఘముల డిప్యూటీ రిజిస్ట్రారు, కాకినాడ వారు ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల చట్టము 1964 లోని పరిచ్ఛేదము 64(2) ననుసరించి దానిని పరిసమాప్తి చేయుటకు తీసికోనబోవు తదుపరి

చర్యపై ఏవిధమైన అభ్యంతరములుకాని, ఆక్షేపణలుకాని ఉన్నచో ది.30.12.2022వ తేది లోపు తెలియచేసుకొనవలసినదిగా సంఘ అధ్యక్ష పాలకవర్గము వారికి పై నిర్దేశంము నందు కోరుచూ నోటీసు జారీచేయడమైనది.

వారి నుండి ఏవిధమైన అభ్యంతరములుకాని, ఆక్షేపణలుకాని సహకార సంఘముల డిప్యూటీ రిజిస్ట్రారు, కాకినాడ వారికి నిర్ణీత గడువు ముగిసి ఉన్నప్పటికి తెలియచేసి యుండలేదు.

పైకారణముల దృష్ట్యా, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల చట్టము, 1964 లోని పరిచ్ఛేదము 64(2) ప్రకారము నాకు దఖలు పడిన అధికారములు పురస్కరించుకుని కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ మండలము నందలి "**ఉషకిరణ్ లేబర్ కాంట్రాక్టు సహకార సంఘం లిమిటెడ్ నెం.సి-980 ఏటిమొగ, తూర్పుపేట**" యొక్క కార్యాకలపములు పరిసమాప్తి చేయుచూ ఉత్తర్వులు జారీచేయడమైనది.

పైనతెల్పిన చట్టము నందలి పరిచ్ఛేదము 65(1) ననుసరించి శ్రీ జె.శివకామేశ్వరరావు, అసిస్టెంట్ రిజిస్టర్ నెం.1, సబ్-డివిజన్, కాకినాడ వారిని పరిసమాప్తకునిగా నియమించడమైనది.

ఈకార్యవర్తనములలో నియమించబడిన పరిసమాప్తకులు తక్షణమే సంఘ ఆస్తులను రాబట్టుటకు బకాయిలను చెల్లించుటకు తగు చర్యలుగైకొని, సంఘ వ్యవహారములను తుది సమప్తిచేసి, చట్ట విభాగము 66(4) ననుసరించి సహకార సంఘముల రిజిస్ట్రారు, కాకినాడ వారికి తుది సమాప్తి నివేదిక సమర్పించవలెను.

(నా చేవ్రాలు మరియు సీలుతో ది. 04 వ తేది జనవరి నెల, 2023వ సంవత్సరంన జారీచేయడమైనది)

**బి. కె. దుర్గాప్రసాద్,**
*సహకార సంఘముల డిప్యూటీ రిజిస్ట్రారు,*
*కాకినాడ.*

---x---